ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXV/16/2024

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 24.02.2024 (శనివారం) నుండి 28.02.2024 (బుధవారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 33 నుండి 36 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 16 నుండి 23 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు నాలుగు రోజులలో (ఈరోజు 23.02.2024 మధ్యాహ్నం 1300 గంటల నుండి 27.02.2024 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. తరువాత రోజు (27.02.2024 ఉదయం 0830 గంటల నుండి 28.02.2024 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 32 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 15 నుండి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- ప్రధాన పంటలైన ప్రత్తి, మొక్కజొన్న, వేరుశనగ, పసుపు పంటల తరువాత బోరుబావుల క్రింద 4-5 నీటి తడులు ఇచ్చే అవకాశం ఉన్నచో పెసర లేదా మినుము పంటను ఫిబ్రవరి మాసంలో విత్తుటకు అనుకూలం.

వరి

- సల్ఫైడ్ దుష్ప్రభావం గమనించిన వరి పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసివేయాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెర్రెలు వచ్చే వరకూ ఆరబెట్టి మళ్లీ నీరివ్వాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.6 గ్రా. ట్రైసైక్లాజోల్ లేదా 1.5 మి.లీ. ఐసోప్రొథైయోలిన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత చలి వాతావరణ పరిస్థితులు వరి ప్రధాన పొలంలో జింక్ దాతువు లభ్యతను తగ్గించును. జింక్ లోప లక్షణాలు గమనించినచో జింక్ లోప నివారణకు 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మొక్కజొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు (అధిక ఉష్ణోగ్రతలు మరియు భూమిలో ఎక్కువ తేమ) మొక్కజొన్నలో పాము పొడ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - తెగులు ఆశించిన క్రింది భాగంలోని (1లేదా 2) ఆకులను తీసివేయాలి
  - 1మి.లీ. ప్రోపికనజోల్ లేదా 2మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 2మి.లీ. వాలిడామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు జీరో టిల్లెజ్ మొక్కజొన్న పంటలో భాస్వరం పోషక లోపం గమనించడమైనది. నివారణకు, 2శాతం DAP మందును లీటరు నీటికి కలిపి ఐదు రోజుల వ్యవధిలో రెండు సార్లు పంటపై పిచికారి చేయాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు
  - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
  - మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

జొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు జోన్నలో కత్తెర పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.4గ్రా. ఇమామెక్టిన్ బెంజోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు జొన్నలో గులాబి రంగు కాండం తొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు ఎకరానికి 4కిలోల కార్బోఫ్యురాన్ 3జి గుళికలను మొక్క సుడులలో వేయాలి.

పెసర మరియు మినుము

- ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు వలన పెసర మరియు మినుము పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగి పల్లాకు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - ముందు జాగ్రత్త చర్యగా ఎకరానికి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చుకోవాలి.
  - ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుము పంటలలో ఆకుచుట్టు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుము పంటలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 1గ్రా. కార్బండాజిమ్ లేదా 1గ్రా.

థయోఫానేట్ మిథైల్ మందును లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

### శనగ

- భూమిలో తేమ తగ్గినప్పుడు లేదా బెట్ట పరిస్థితులలో పంట పూత మరియు కాయ దశలో రైజోక్టోనియా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో ఈ తెగులు గమనించడమైనది. నివారణకు, అవకాశం ఉన్న చోట తేలికపాటి తడి ఇవ్వవలెను.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు శనగలో ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్ల చుట్టూ పోయడంతో పాటు పైపాటుగా 13-0-45@5గ్రా. పోషకాలను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### వేరుశనగ

- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు,
  - జల్లెడ ఆకులు ఏరి పురుగులను నాశనం చేయాలి.
  - ఎకరానికి 10-15పక్షి స్థావరాలను ఏర్పర్చుకోవాలి.
  - పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు 5శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.
  - ఎదిగిన లార్వా నివారణకు 1మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2 మి.లీ. హెక్సాకోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో టిక్కా అకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. క్లోరోథాలోనిల్ లేదా 1 మీ. లి. టేబుకోనజోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

### నువ్వులు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు శాకీయ దశలో ఉన్న నువ్వుల పంటలో రసంపీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.0 గ్రా. ఎసిఫేట్ లేదా లేదా 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### మిరప

- ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5గ్రా. అసిఫేట్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3గ్రా. థయోమితాక్సం లేదా 1.0గ్రా. డైఫెన్ థయోరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే వైరస్ తెగుళ్ళు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు.

- మిరపలో కాయకుళ్ళు మరియు కొమ్మ ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## టమాట

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో అకుమాడు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3గ్రా. మ్యాంకోజేబ్ లేదా 1మి.లీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత పరిస్థితులలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండడం వలన తామర పురుగుల ఉధృతి పెరిగి టమాట స్పాటేడ్ విల్ట్ వైరస్ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. తామరపురుగుల నివారణకు 2మి.లీ. డైమిథోయెట్ లేదా 2మి.లీ. మిథైల్ డెమటాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాటలో సూది పురుగు గమనించడమైనది. నివారణకు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## తీగజాతి కూరగాయలు

- తీగజాతి కూరగాయ పంటలకి వేడి వాతావరణం అనుకూలం కావున సొర, దోస, కాకర, బీర పంటలను ఫిబ్రవరి మాసంలో విత్తుటకు అనుకూలం.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తీగాజాతి కూరగాయ పంటలలో బంక తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2.5గ్రా. రిడోమిల్ లేదా 1మి.లీ. అజాక్సిస్ట్రోబిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## బప్పాయి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బప్పాయి పంటలలో కాండం మొదళ్ళు కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - అధిక మోతాదులో నీటి తడులు ఇవ్వరాదు.
  - పంటకు తగినంత నీరు మాత్రమె ఇవ్వాలి.
  - 2.5గ్రా. రిడోమిల్ లేదా 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి ఐదు రోజుల వ్యవధిలో రెండు సార్లు నేల తడిచే విధంగా పోయాలి.
  - 2లీటర్ల సుడోమాస్ + 2లీటర్ల ట్రైకోడెర్మ హార్జియానం మిశ్రమాన్ని డ్రిప్ ఇరిగేషన్ పద్దతి ద్వారా అందించాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బొప్పాయి పంటలలో రింగ్ స్పాట్ వైరస్ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

జామ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు జామలో తెల్లసుడి దోమ ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - జిగురు పూసిన పసుపు రంగు అట్టలను తెల్ల దోమ ఆశించిన చెట్ల దగ్గర ఉంచాలి.
  - ఉధృతి తక్కువగా ఉన్న మొక్కల కొమ్మలను కత్తిరించి 5మి.లీ. వేపనూనెను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- జామలో ఎండు తెగులు ఆశించిన మొక్కలు పైనుండి క్రిందకి ఎండిపోతాయి. నివారణకు, 2.5 గ్రా. కార్బండజిమ్ లేదా మ్యాంకోజేబ్ లేదా 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును పది రోజుల వ్యవధిలో మూడు సార్లు మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.

మామిడి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు (చల్లని రాత్రిలు మరియు పగటి అధిక ఉష్ణోగ్రతలు) మామిడిలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 2మి.లీ. హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో 75 శాతం పిందె కట్టిన తోటల్లో తేలికపాటి మొదటి తడి ఇవ్వాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తేనెమంచు పురుగులు మరియు తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు పూమొగ్గ దశలో 2 మి.లీ డైమిథోయేట్ లేదా 0.3 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.3 గ్రా. థయోమిథక్సిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. కాయలు బటాని గింజ సైజులో ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. డైమిథోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఆశించిన తేనెమంచు పురుగులు, తామర పురుగులు మరియు బూడిద తెగులుతో పాటు నీటి ఎద్దడి మామిడిలో కాయ రాలుటకు అనుకూలం. పురుగు నివారణతో పాటు తోటకు 1%యూరియా లేదా 1% నత్రజని మరియు పొటాషియం మిశ్రమ మందును (13-0-45) మామిడి కాయలు నిమ్మపండు పరిమాణంలో ఉన్నప్పుడు 20 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXV/16/2024

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

FROM DATE: 24.02.2024(Saturday) TO 28.02.2024 (Wednesday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 33°C to 36°C and 16°C to 23°C respectively.

## Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains or thundershowers very likely to occur at isolated places over different parts of the state during next four days (i.e., from 1300 hrs of 23.02.2024 to 0830 hrs of 27.02.2024) and dry weather may prevail over different parts of the state during later one day (i.e., 0830 hrs of 27.02.2024 to 0830 hrs of 28.02.2024). The maximum and minimum temperatures are likely to range between 32°C to 40°C and 15°C to 25°C respectively.

# **Weather based Agromet Advisories**

- Farmers can take up sowings of Greengram or Blackgram in the month of February after harvesting of Cotton, Maize, Groundnut, Turmeric crop under bore well with 4-5 irrigations.

### Rice

- Incidence of Sulphide Injury noticed in rice. To control, drain out the water from fields, then field should be dried till it gets thin hairline cracks and irrigate the field again.
- Prevailing weather conditions are congenial for incidence of Leaf Blast disease in rice. To control, spray Tricyclazole @ 0.6 g or Isoprothiolane @ 1.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water.
- Prevailing weather conditions (low night temperatures) are congenial for the deficiency of Zinc in rice main field. To correct the Zinc deficiency, spray Zinc Sulphate @ 2 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Stem Borer in rice. To control, spray Chlorantriniliprole @ 0.3 ml or Tetraniliprole @ 0.5 ml per liter of water at booting stage, those who are already applied Carbofuran 3G granules @ 10 kg per acre at Tiller Initiation to Tillering stage in endemic areas.

### Maize

- Prevailing weather conditions are congenial for the incidence of Sheath Blight in Maize due to high temperature coupled with excess moisture in the soil. To control,
  - Remove the affected basal leaves( 1 or 2)
  - Spray Propiconazole @ 1 ml or Hexaconazole @ 2 ml or Validamycin @ 2 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Phosphorus deficiency is noticed in Zero Tillage Maize. To control, spray 2% DAP twice at 5 days interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Fall Army Worm in maize.
  - To control spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water inside the whorls.
  - Farmers are advised to apply mixture of Sunnam (Calcium) + Sand (1:9 ratio) in the whorls of maize plant at knee high stage to control the Fall Army Worm.

### Sorghum

- Prevailing weather conditions are congenial or the incidence of Fall Army Worm in Sorghum. To control, spray Chlorantriniliprole @ 0.4 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Pink Stem Borer in sorghum. To control, apply Carbofuran 3G Granules @ 4kg per acre in the whorls of the plants.

## Greengram and Blackgram

- Prevailing dry weather conditions are congenial for the incidence of Sucking Pests in Greengram and Blackgram. To control,
  - As a preventive measure install yellow sticky traps @ 10 per acre.
  - If incidence is more spray Fipronil @ 2 ml or Acephate @ 1.5g per liter of water to avoid the spread of the YVM.
- Prevailing weather conditions are congenial for the incidence of Leaf Webber in Greengram and Blackgram. To control, spray Monocrotophos @ 1.6 ml or Quinalphos @ 2.5 ml or Chlorpyriphos @ 2.5 ml per liter of water.
- Prevailing weather conditions are congenial or the incidence of Powdery Mildew in Greengram and Blackgram. To control, spray Wettable Sulphur @ 3 g or Carbendazim @ 1g or Thiophanate Methyl @ 1 g per liter of water twice at 10-15 days interval.

## Bengalgram

- Incidence of Rizoctonia root rot may observe under moisture stress conditions. In some places incidence was noticed. To control give light irrigation if water is available.
- Prevailing weather conditions are congenial for the incidence of Wilt in Bengalgram. To control, soil drench with Copper-Oxy-Chloride @ 3g per liter of water and spraying of 13-0-45 @ 5g per liter of water.

## Groundnut

- Prevailing weather conditions are congenial or the incidence of Spodoptera in Groundnut. To control,
  - Collect and destroy the affected leaves
  - Arrange 10-15 bird perches per acre
  - Spray 5% Neem oil to control early instar larvae.
  - In severe incidence spray Novaluron @ 1ml or Flubendiamide @ 0.2 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Stem Rot in Groundnut. To control, spray Hexaconazole @ 2 ml per liter of water.
- Incidence of Tikka Leaf Spot disease is noticed in Groundnut. To control, spray Chlorothalonil @ 2 g or Tebuconazole @ 1ml per liter of water.

## Sesamum

- Prevailing weather conditions are congenial for the incidence of sucking pests in Sesamum. To control, spray Acephate @ 1.0g or Imidachloprid @ 0.3 ml per liter of water.

## Chilli

- Prevailing dry weather conditions are congenial for the incidence of Thrips in chillies. To control, spray Acephate @ 1.5g or Fipronil @ 2 ml or Thiamethoxam @ 0.3g or Diafenthiuron @ 1 g per liter of water to reduce the spread of viral diseases.
- Prevailing weather conditions are congenial for the incidence of Fruit Rot, Twig Blight and Wilt in Chillies. To control spray Copper-Oxy-Chloride @ 3 g or Mancozeb @ 2.5g or Propiconazole @ 1 ml per liter of water.

## Tomato

- Prevailing weather conditions are congenial for the incidence of Late Blight in tomato. To control, spray Mancozeb @ 3g or Propiconazole @ 1ml per liter of water.
- Prevailing dry weather conditions are congenial for the incidence of Tomato Spotted Wilt Virus in Tomato. To control, uproot the affect plants and control Thrips by spraying Dimethoate @ 2 ml or Methyl Demeton @ 2 ml per liter of water.
- Incidence of Pin Worm is noticed in Tomato. To control, spray Novaluron @ 1.5 ml or Emamectin Benzoate @ 0.4g or Flubendiamide @ 0.25 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.

## Cucurbits

- Warm weather conditions are congenial for the sowing of Cucurbits in the month of February.
- Prevailing weather conditions are congenial for the incidence of Gummy Stem Blight in Cucurbits. To control, spray Ridomil @ 2.5g or Azoxystrobin @ 1 ml per liter of water.

## Papaya

- Prevailing weather conditions are congenial for the incidence of Foot Rot in Papaya. To control,
  - Don't give excess quantity of irrigation.
  - Irrigate the crop based on water requirement.
  - Soil drench with Ridomil @ 2.5g or Copper Oxy Chloride @ 3g per liter of water twice at 5days interval or
  - Advised to apply Pseudomonas @ 2liters + Trichoderma Harzianum @ 2liters per acre through drip irrigation.
- Prevailing weather conditions are congenial for the incidence of Ring Spot Virus in Papaya. To control, spray Acephate @ 1.5 g or Fipronil @ 2ml per liter of water.

## Guava

- Prevailing weather conditions are congenial for the incidence of Spiraling whitefly in Guava. To control,
  - Keep yellow sticky traps near the affected plants.
  - Prune the affected branches during initial stages and spray Neem Oil @ 5 ml per liter of water.
- Incidence of wilt is noticed in some orchards. Affected plants start drying from top to bottom. To control, soil drench the trees with Carbendazim or Mancozeb @ 2.5 g or Copper- Oxy-Chloride @ 3 g per liter of water thrice at 10 days interval.

## Mango

- Prevailing weather conditions (cools nights with high day temperatures) are congenial for the incidence of powdery mildew in Mango. To control, spray Wettable Sulphur @ 3 g or Hexaconazole @ 2 ml per liter of water.
- Prevailing weather conditions are congenial to irrigate the mango orchards with 75% fruit set.
- Prevailing weather conditions are congenial for the incidence of Hopper and Aphids in Mango. To control, spray Dimethoate @ 2 ml or Imidacloprid @ 0.3 ml or Thiomethoxim @0.3 g at flower bud initiation stage. If it at fruit initiation stage spray Acephate @ 1.5g or Dimethoate @ 2 ml per liter of water.
- Prevailing weather conditions along with incidence of Hoppers, Aphids and Powdery Mildew with moisture stress are congenial for the incidence of flower and fruit drop. To control fruit drop, spray 1% Urea or Potassium Nitrate (13-0-45) twice at 20 days interval at lemon fruit size stage.

Principal Scientist (Agro) & Head
Agro Climate Research Centre (ACRC),
PJTSAU, Rajendranagar, Hyd-30.